# మాదారం గ్రామంలో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి 2 విరాళం

**విరాళం అందించిన మాదారం మాజీ సర్పంచ్ సరితా సురేందర్ గౌడ్**

**దైవ కార్యాలకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్న మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ అష్ట ఐశ్వర్యాలతో చల్లగా జీవించే విధంగా పెద్దమ్మతల్లి ఆశీర్వదించాలని కోరిన గ్రామ ప్రజలు**



**సంగరెడ్డిజిల్లా/జిన్నారం బ్యూరో డిసెంబర్ 8 (డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని మాదారం గ్రామంలో ముదిరాజులకు ఆరాధ్య దైవమైన కుల దేవత పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి స్థానిక మాదారం మాజీ సర్పంచ్ సరితా అబ్దుల్ కలాం అవార్డు గ్రహీత సురేందర్ గౌడ్ 2 లక్షల రూపాయలు విరాళం గ్రామ ప్రజలకు ఇచ్చారు ఈ సందర్భంగా సురేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు సమాజానికి గ్రామ అభివృద్ధిలో సమాజ శ్రేయస్సు కోరుకుని పేద కుటుంబాలకు దైవ కార్యక్రమాలకు దేవుళ్ళ గూళ్ళ నిర్మాణాలకు తన వంతుగా విరాళాలను అందించి ప్రజలకు నేనున్నా అని మనోధైర్యాన్ని ఇచ్చి ఆర్థికంగా సహకారం అన్ని అందిస్తూ నేడు మాదన గ్రామ ప్రజలకు అడిగిన వెనువెంటనే ఆధ్యాత్మిక చింతనతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సంకల్పంతో గ్రామం సస్యశ్యామలంగా పాడి పశు పంటలతో రాష్ట్ర ప్రజలు గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యంగా ఉండాలని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రజలందరి ఐక్యమత్యంతో గుడి నిర్మాణం చేసి మాదారం గ్రామాన్ని రాష్ట్రస్థాయిలో పేరు ప్రతిష్టలను గౌరవాన్ని తీసుకురావడం కు కోసం నేను చేస్తున్న సహాయ సహకారాలకు నా వెన్న అంటూ ఉంటూ సంపూర్ణ సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలియజేయడం జరిగింది ,ఈ కార్యక్రమంలో మాదారం మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ గ్రామ ముదిరాజ్ కమ్యూనిటీ సభ్యులు గ్రామ ప్రజలు చిన్నలు పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.గ్రామ ప్రజలు రెండు లక్షల విరాళాన్ని అందుకొని మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ని అంచలంచలుగా ఎదగాలని గ్రామాన్ని మండలాన్ని కూడా అభివృద్ధి చేసే శక్తిని పెద్దమ్మ తల్లి ఇవ్వాలని, అంచలంచెలుగా ఎదుగుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తూ అభివందనాలు తెలియడం జరిగింది.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన రంగారెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ పాసిక్యూటర్ జ్యోతి రఘురాం రెడ్డి

**శంకర్‌పల్లి డిసెంబర్ 08:(డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి రంగారెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ పాసిక్యూటర్ జ్యోతి రఘురాం రెడ్డి దంపతులు ఉదయం ఆలయానికి చేరుకున్న వీరికి అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం, అభిషేకాల అనంతరం పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా పబ్లిక్ పాసిక్యూటర్ జ్యోతి మాట్లాడుతూ పురాతనమైన శివాలయాన్ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అన్నారు. ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి వారిని స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు హనుమంతు, అన్నదాన చైర్మన్ దర్శన్ గౌడ్, మాజీ సర్పంచ్ స్వప్న మోహన్, ఆలయ అర్చకులు ప్రమోద్, గోపాల్, మాజీ అధ్యక్షులు శేఖర్ రెడ్డి ఉన్నారు.





## గేట్ వనంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరుంధ భౌతిక గాయానికి నివాళులు అర్పించిన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్

**శంకర్‌పల్లి డిసెంబర్ 8:(డైలీ రిపోర్ట్):** నవాబ్ పెట్ మండల గేట్ వనంపల్లి గ్రామ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరుంధ ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్ ఆమె నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ పుష్పమ్మ, మండల అధ్యక్షులు వెంకటయ్య, నవాబ్ పేట్, శంకర్‌పల్లి మహిళా మండలి అధ్యక్షురాలు ప్రభావతి, నాగమణి, సీనియర్ నాయకులు, మండల ఉపాధ్యక్షులు శివప్రసాద్, ప్రసాద్ ఉన్నారు.

## గద్వాల కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలు కాదు ఉన్నది ఒకే వర్గం అది సరితమ్మ వర్గం అని గద్వాల ప్రజలం దరికీ తెలుసు

**కొండాపురం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రమేష్**

**నిజమైన కాంగ్రెస్ వర్గాన్ని విమర్శించే స్థాయి కాంగ్రెస్ వలస వాది నాయకులకు లేదు**

**రమేష్ కొండాపురం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు**




**గద్వాల్ ప్రతినిధి రమేష్ డిసెంబర్ 08 (డైలీ రిపోర్టర్):** కాంగ్రెస్ పార్టీ గెలిచిన తరు వాత వలస వచ్చిన కొంత మంది నాయకులకు తప్ప సరితమ్మే నిజమైన కాంగ్రెస్ వర్గమని గద్వాల నియోజక వర్గంలో ఉన్న ప్రజలందరికీ తెలుసుఎందుకంటే కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే గా సరిత తిరుపతయ్య గారు పోటీ చేసి ఓడిపోవడం జరిగింది అలాగే ప్రజల ఇచ్చిన తీర్పును గౌరవించి అదే కాంగ్రెస్ పార్టీలో కొనసాగు తున్నారు ప్రస్తుతం గద్వాల నియోజక వర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యే తోపాటు కాంగ్రెస్ పార్టీలో కి వలస వచ్చిన ప్రతి బి ఆర్ఎస్ పార్టీ నాయకునికి తెలుసు సరితమ్మ వర్గమే నిజమైన కాంగ్రెస్ వర్గం అని కొంతమంది స్వార్థపరు ల నాయకులు ఆర్థికంగా ఎదగడానికి రాజకీయ ఉనికిని కాపాడు కోవడానికి ప్రజలు ఓట్లతో గెలిచిన వారు ఆ ప్రజా తీర్పును గౌరవించకుండా వారి స్వలాభం కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని పార్టీలు మారినారు అలాం టి మీరు మా నిజమైన కాంగ్రె స్ పార్టీ వర్గంపైనా ఎలా విమర్శిస్తారు మీరే చెప్పండి

## గండిపేట్ నుంచి శంకర్పల్లి అయ్యప్ప స్వామి ఆలయం వరకు పాదయాత్ర




**శంకర్పల్లి డిసెంబర్ 08:(డైలీ రిపోర్ట్):** గండిపేట్ గండి మైసమ్మ ఆలయం నుంచి శంకర్పల్లి అయ్యప్ప స్వామి ఆలయం వరకు కళ్యాణ్ చారి మరియు అభిలాష్ గురు స్వామి ఆధ్వర్యంలో పాదయాత్ర చేశారు. పాదయాత్ర చేసిన వారిలో గౌరీ శంకర్, వేణు ప్రసాద్, శివ, అజయ్ కుమార్, బొజ్జ పవన్, సాయి గౌడ్, నాని, ఉదయ్ మరియు పృథ్వి పాల్గొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం..




**మహబూబాబాద్ జిల్లా:** కొత్తగూడ మండలం కోనాపురం గ్రామంలో పంట పొలంలో ట్రాక్టర్ తో దమ్ము చేస్తుండగా తిరగబడ్డ ట్రాక్టర్.బుద్దినేని రవి అనే డ్రైవర్ కు గాయాలు.చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తున్న స్థానికులు.

# ఆ కానిస్టేబుల్ ప్రైవేట్ వెహికిల్ ఎందుకు నడిపారు?

**మిస్టరీగా వాజేడు ఎస్సై ఆత్మహత్య**

**హరీశ్ బలవన్మరణానికి యువతే కారణమా?**

**ఇప్పటి వరకూ వివరాలు వెల్లడించని పోలీసులు**



ములుగు : వాజేడు ఎస్సై హరీశ్ ఆత్మహత్యకు గల ప్రధాన కారణాలను పోలీసులు ఇప్పటి వరకూ వెల్లడించలేకపోతున్నారు. ఎస్సై ఆత్మహత్య రోజు ఏమి జరిగిందనే అంశం మిస్టరీగా మారుతోంది. నల్లగొండ జిల్లా చిలుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ తండాకు చెందిన యువతి బ్లాక్ మెయిలింగ్ కారణంగానే ఎస్సై ఆత్మహత్యకు పాల్పడ్డాడనే వార్తలు వెలువడుతున్నాయి. దీంతోపాటు మరేమైన బలమైన కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసు యంత్రాంగం రహస్యంగా వివరాలు సేకరిస్తోంది. సదరు యువతి ఈ నెల 1వ తేదీన ఎస్సై హరీశ్ కోసం వచ్చినట్లు ఆధారాలతో పూర్తి సమాచారం ఉంది. ఈ క్రమంలో ఫెరిడోస్ రిసార్ట్‌లోని ఓ గదిలో ఎస్సై ఆత్మహత్య అనంతరం సదరు యువతిని పోలీస్ శాఖతో పాటు ఇతరులు గమనించారు. దీంతో ఎస్సై హరీశ్ ఆత్మహత్య ఘటనలో ఆమె ప్రధాన కారణమా లేక ఇతర విషయాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. హరీశ్ చనిపోక ముందు రోజు యువతితో మాట్లాడే క్రమంలో ఒత్తిడికి లోనై స్నేహితులకు ఫోన్ చేశారు. దీంతో ఓ స్నేహితుడు రిసార్ట్‌కు చేరుకుని యువతితో మాట్లాడి ఆమెను ఒప్పించినట్లు సమాచారం. సమస్య సద్దుమనిగినట్లు భావించిన ఎస్సై హరీశ్ స్నేహితుడిని వెళ్లిపోవాలని సూచించినట్లు తెలిసింది. దీంతో అతను అక్కడి నుంచి బయలుదేరి ములుగు చేరుకున్నాడు. తెల్లవారుజామున 3గంటల ప్రాంతంలో నిద్ర నుంచి లేచిన సదరు యువతి.. ఎస్సైతో గొడవకు దిగినట్లు సమాచారం. దీంతో మరోసారి ఒత్తిడికి లోనైన హరీశ్ ఫోన్ ద్వారా స్నేహితుడిని సంప్రదించాడు. అప్రమత్తమైన స్నేహితుడు ములుగు నుంచి బయలుదేరి వాజేడుకు చేరుకోకముందే ఎస్సై ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది.

**ఆ కానిస్టేబుల్ ప్రైవేట్ వెహికిల్ ఎందుకు నడిపారు?**

వాజేడు ఎస్సై ఆత్మహత్యకు పాల్పడడానికి ప్రధాన కారణంగా తెలుస్తున్న సదరు యువతి ఈనెల 1వ తేదీ వాజేడు స్టేషన్ ముందు నుంచి ఎస్సై హరీశ్‌కు కాల్ చేసింది. ఈ క్రమంలో ఓ ప్రైవేట్ వెహికిల్ ద్వారా ఆమెను రిసార్ట్‌కు పంపించారు. అయితే ఈ వాహనాన్ని నడిపిన వాజేడు పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ ఎవరు అనే అంశం ఇప్పటికీ తెలియడం లేదు. చివరికి ఆ యువతిని రిసార్ట్‌లో డ్రాప్ చేసిన అనంతరం రెండు, మూడు సార్లు సదరు వ్యక్తి ప్రైవేట్ వాహనంలో కనిపించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు.

